## కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం



3లో

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## నిత్యజీవితంలో యోగా, ధ్యానం భాగము కావాలి..



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 136 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 13 మే 2026

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):**జూన్ 2న ఆదిలాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలు కేబినెట్ ఖరారు చేస్తామని

మిగతా2లో...

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

● సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు ● ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే ● అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ ● లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి ● కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):**ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని

మిగతా2లో...

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

● బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు
● తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా
● చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్



**హైదరాబాద్,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని,

మిగతా2లో...

## అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

● ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
● ఎన్‌డి ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక







**గౌహతి,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):**అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో,

మిగతా2లో...

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

### పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఎ నిర్ణయం

### సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి





**న్యూఢిల్లీ,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన

మిగతా2లో...

## తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

### - డిప్యూటి స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక



**చెన్నై,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు. తొలుత ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నిక జరిగింది.

మిగతా2లో...

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

### - మరింత బలపడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ



**విశాఖపట్టణం,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 48 గంటల్లో ఇది మరింత బలపడే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. కోస్తా జిల్లాల్లో వచ్చే ఐదు రోజుల పాటు వానలు పడే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. రాయలసీమ నుంచి తమిళనాడు, కర్ణాటక వరకు ద్రోణి విస్తరించి ఉందని అధికారులు చెప్పారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈరోజు ఉదయం 8:30 గంటల సమయానికి అదే ప్రాంతంలో కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. ఇది సముద్ర మట్టానికి సగటున 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని వెల్లడించింది. ఇది రాబోయే 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. నైరుతి ప్రాంతం కాకుండా మిగిలిన బంగాళా ఖాతం, అండమాన్ సముద్రంలో వాతావరణం

మిగతా2లో...



## కృష్ణా జలాల వినియోగంపై చర్చ

### - ఎపికి 10 , తెలంగాణకు 16 టిఎంసిల కేటాయింపు

**హైదరాబాద్,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్‌లో జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో

మిగతా2లో...

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

### - పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి



**గజ్వేల్,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ

మిగతా2లో...

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

(మొదటి పేజీ తరువాయి)

అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్త పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

# నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

(మొదటి పేజీ తరువాయి)

నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

# ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

(మొదటి పేజీ తరువాయి)

శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జె÷న్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి ఉపయోగపడనుంది. 'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు.

# సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవల ట్రయల్ రన్

**స్వయంగా పరిశీలించిన మంత్రి దామోదర**

**జూన్‌లో ప్రారంభిస్తామని వెల్లడి**

**హైదరాబాద్,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సనత్‌నగర్ టిమ్స్‌లో జరుగుతున్న వైద్య సేవల ట్రయల్ రన్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. హాస్పిటల్ బ్లాకులన్నీ మంత్రి కలియ తిరిగారు. ఓపీ రిజిస్ట్రేషన్, ఐపీ వార్డులు, ఎమర్జెన్సీ డిపార్ట్ మెంట్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ల్యాబులు, మెకనైజ్‌డ్ ల్యాండ్రీ, కిచెన్ తదితర అన్ని డిపార్ట్‌మెంట్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్‌కు నీళ్లు, పవర్ సప్లైలో ఎలాంటి ఆటంకం ఉండకూడదని, 24 గంటల సరఫరా ఉండాలని మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో రాజీ ఉండకూడదని, అన్ని ఫ్లోర్లలో మరోసారి పూర్తిస్థాయి పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్ ఏరియా, హెల్ప్ డెస్క్, ఓపీ కౌంటర్లు, వెయిటింగ్ హాల్, ఓపీ కన్సల్టేషన్ రూమ్స్, డయాగ్నస్టిక్స్, ఇన్ పేషెంట్ వార్డులు, ఫార్మసీ తదితర ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.. రిజిస్ట్రేషన్ కౌంటర్స్, ఫార్మసీ కౌంటర్స్ పెంచాలని మంత్రి సూచించారు.



సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్ రే, అల్ట్రాసౌండ్ తదితర యంత్రాలను పరిశీలించిన మంత్రి.. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ యంత్రాలు పూర్తిస్థాయిలో పేషెంట్లకు ఉపయోగపడాలని, ఇందుకు అవసరమైన డాక్టర్లు, ఇతర సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రారంభం నాటికి అన్ని సౌకర్యాలతో హాస్పిటల్‌ను సిద్ధం చేయాలని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. జూన్‌లో సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని అన్నారు. ఇక్కడ సక్సెస్‌ఫుల్‌గా వైద్య సేవల ట్రయల్ రన్ జరుగుతోంది.కొన్ని ఫినిషింగ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఆ పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించామన్నారు. ఇది వెయ్యి బెడ్ల హాస్పిటల్, ఇందులో 300 ఎమర్జెన్సీ బెడ్లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలు నిలిపే గొప్ప హాస్పిటల్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నాం. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలు, ఆర్గాన్ ట్రాన్స్‌ప÷-లాంటేషన్ సర్జరీలకు ఈ హాస్పిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఉంటుందని వివరించారు. ఇక్కడే అద్భుతమైన రీసెర్చ్ సెంటర్ అందుబాటులోకి తీసుకొస్తాం అని దామోదర అన్నారు.

# తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రోటెం స్పీకర్‌గా తన పాత్ర ముగిసినట్టు కరుప్పయ్య ప్రకటించారు. ఆ వెంటనే సభాసాంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రభాకర్‌ను ఆయన చైర్ వరకూ సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తోడ్కొని వెళ్లారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్పీకర్‌గా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పదవికి తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం.రవిశంకర్ ఒక్కరే నామినేషన్ వేశారని, దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైందని ప్రభాకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా ఉంటుందని చెప్పింది. ఈ వారం చివరి నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల ప్రవేశానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని ఐఎండీ తెలిపింది. ఓ ప్రకటన జారీ చేసింది.

# కృష్ణా జలాల వినియోగంపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతించింది. తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల వినియోగానికి అంగీకారం తెలిపింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలంగాణ అధికారులు కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లారు.

# బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎలోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

# భగీరథకు సిట్ నోటీసులు

**• నేడు విచారణకు రావాలని ఆదేశం**



**హైదరాబాద్,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజ రు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. సిట్ అధికారులు బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌ను విచారించనున్నారు. ఈ కేసుకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు సమాచారం. బాధితురాలి స్టేట్‌మెంట్ నమోదు చేసిన అనంతరం పోలీసులు ఈ కేసులోని సెక్షన్లను మార్చారు. గతంలో నమోదు చేసిన పోక్సో యాక్ట్ సెక్షన్లను సవరించారు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నెల 21న జరిగే కేబినెట్ సమావేశంలో విధివిధానాలు ఖరారు అయ్యాయని, ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, క్యూర్ పరిధిలో 5 నుంచి 8 కి.మీ. పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు కేటాస్తామని, ఈ నెల చివరిలోగా హైదరాబాద్ లో ఇళ్ల స్థలాలు కలిగిన వారికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. నియోజక వర్గం యూనిట్ గా స్థలాలు గుర్తించామని, అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా సహించేది లేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో ఘోర బస్సు రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి



**బీదర్, మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బీదర్-జహీరాబాద్ రోడ్డుపై అదుపుతప్పిన కర్ణాటక ఆర్టీసీ బస్సు.. బైక్ ను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు ప్రయాణికులు.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని బీదర్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిలో ఇద్దరు సంగారెడ్డి జిల్లా నాల్కల్ కు చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్టీసీ బస్సు.. బీదర్ నుండి హైదరాబాద్ కు వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిత్యజీవితంలో యోగా, ధ్యానం భాగము కావాలి..

**పరకాల,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో విద్యా వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు ఎన్ఎస్ఎస్ విభాగము ఆధ్వర్యంలో యోగ మరియు మెడిటేషన్ పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోగా రఘుపతి, యోగ గురువు, నేషనల్ ఆయుష్ మిషన్ వారు హాజరై విద్యార్థులు మరియు అధ్యాపకులతో యోగాసనాలు మరియు మెడిటేషన్ కార్యక్రమంను నిర్వహించారు. నిత్యజీవితంలో యోగా అనేది ప్రతి ఒక్కరికి అవసరమని ఒక వ్యక్తి పరిపూర్ణ మానవుడిగా ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు ప్రతిరోజు చేయాలని, విద్యార్థులను ఉద్దేశించి బోధించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్ మాట్లాడుతూ మనం సంకల్పంతో అనుకుంటే సాధించ లేనిది ఏది ఉండదని, యోగ మరియు ధ్యానము ద్వారా మానసిక ఉల్లాసం, ఏకాగ్రత,




మానసిక స్థైర్యం తో పాటు శక్తి లభిస్తుందని, దేనినైనా సంకల్పంతో సాధించవచ్చునని పేర్కొన్నారు. విద్య తో పాటు యోగ కార్యక్రమాలు వారంలో రెండు రోజులు కళాశాలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు.అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్. మల్లయ్య, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ రెడ్డి,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ



డాక్టర్ ఎలిషాల అశోక్, డాక్టర్ జి పావని, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్ మరియు అధ్యాపకులు డాక్టర్ భీమ్ రావు, బి. మహేంద్రరావు, డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ కే జగదీష్ బాబు, ఏం సమ్మయ్య, ఆర్. ఈశ్వరయ్య, ఎస్ రాజశ్రీ, డాక్టర్ డి సంజయ్ కుమార్, పవన్ మరియు ఆఫీస్ సిబ్బంది వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



● రైతులకు శాస్త్రీయ సాగుపై అవగాహన ● ముచ్చవరంలో శాస్త్రవేత్తల సందేశం ● భూసార పరీక్షల ఆధారంగా సాగు చేయాలి ● శాస్త్రవేత్తల సూచనలు ● పంట మార్పిడి ● ఎరువుల వినియోగంపై రైతులకు మార్గనిర్దేశం

**కల్లూరు, మే 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రైతులకు శాస్త్రీయ సాగుపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేట ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ముచ్చవరం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రూప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జె. హేమంత కుమార్, డాక్టర్ టి శ్రవణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిని ఎం. రూప, సర్పంచ్ శీలం



కోటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ వి శ్రీనివాస్ రావు, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జె హేమంత కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యూరియాను తగిన మోతాదులో దఫాలవారీగా ఉపయోగిస్తే పంట ఏపుగా పెరిగి నాణ్యమైన దిగుబడులు వస్తాయని తెలిపారు. అదేవిధంగా, రసాయనాల వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చన్నారు. సాగునీటి వినియోగంలో కూడా పొదుపు పాటించడం ద్వారా భావితరాల భవిష్యత్తును రక్షించవచ్చని సూచించారు.డాక్టర్ టి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు, రసాయనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, అలాగే పంట ఉత్పత్తుల విక్రయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రానికి అనుకూలమైన, మంచి గిరాకీ ఉన్న వరి విత్తన రకాలు వాటి లక్షణాలను వివరించారు.మండల వ్యవసాయ అధికారిని ఎం రూప మాట్లాడుతూ రైతులు ఒకే పంటను వరుసగా సాగు చేయకుండా కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా భూసారం పెరగడంతో పాటు చీడపీడల ఉధృతి తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చవరం గ్రామానికి చెందిన రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ఎంపీ వేం నరేందర్ రెడ్డిని కలిసి సత్కరించిన టియుడబ్ల్యూజే(ఐజేయు)

# మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్

**కురవి మే12(పి.సి.డబ్ల్యూ న్యూస్):**రాజ్యసభసభ్యునిగా ఎన్నికైన అనంతరం తొలిసారి కురవి మండలకేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయానికి వచ్చిన వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారంపై ప్రత్యేకదృష్టి నిలపాలని దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ ల డిమాండ్ లను నెరవేర్చడంలో, ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిలో ఉన్న మీరు మహబూబాబాద్ జిల్లావాసిగా మన జిల్లా జర్నలిస్టుల కలలను సాకారం చేయాలని కోరిన టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్



శ్రీనివాస్.కురవి దేవాలయ అభివృద్ధికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించి కలకాలం గుర్తుండేలా రూ.50కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని రాజ్యసభసభ్యులు వేం నరేందర్ రెడ్డి ని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కోరారు.సానుకూలంగా స్పందించిన యంపి వేం నరేందర్ రెడ్డి. ప్రతి అంశాన్ని ప్రత్యేకంగా చర్చిద్దామని, మహబూబాబాద్ జిల్లా సర్వతోముఖా భివృద్ధికి అభివృద్ధికి తనవంతు సహకారం తప్పకుండా ఉంటుందన్న యంపి వేం నరేందర్ రెడ్డి.ఆయన వెంట ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ యంపి బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళీనాయక్, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కురవి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్‌లు ఉన్నారు.

---

## ఎరువుల కంపెనీల 'లింకు' దోపిడీ: కుప్పకూలుతున్న

# రిటైల్ వ్యవస్థ.. సంక్షోభంలో అన్నదాత

**పరకాల,మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎరువుల కంపెనీల 'లింకు' విధానాలు, స్వార్థపూరిత వ్యాపార తంత్రాల కారణంగా గ్రామీణ రిటైల్ ఎరువుల వ్యాపారం పూర్తిగా దివాలా అంచున నిలిచిందని, దీని ప్రత్యక్ష ప్రభావం అన్నదాతపై పడుతోందని పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ మరియు డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం స్టేట్ అసోసియేషన్‌కు సమస్యలను నివేదిస్తూ ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు.**రిటైల్ డీలర్లను కోలుకోలేని దెబ్బ కొడుతున్న కంపెనీలు 1. మార్జిన్ల కోత – బతుకు భారం..** గత రెండేళ్లుగా ప్రముఖ కంపెనీలు రిటైల్ డీలర్ల మార్జిన్లను నామమాత్రం చేశాయి. హోల్‌సేల్ వ్యాపారులు నేరుగా MRPకే అమ్ముతుండటంతో, రవాణా, గోడౌన్, కరెంటు బిల్లులు కూడా గిట్టుబాటు కాక డీలర్లు దుకాణాలకు తాళాలు వేసే దుస్థితి దాపురించింది.**2. రైతు వ్యతిరేక 'లింకు' మాఫియా** రైతుకు ప్రాణాధారమైన యూరియాను కావాలంటే డిమాండ్ లేని నాసిరకం ఉత్పత్తులను బలవంతంగా కొనాలని కంపెనీలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయి. ఈ అనైతిక 'లింకు' విధానం కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ నిబంధనలకు పూర్తి విరుద్ధం. అమ్ముడుపోని సరుకుతో గోడౌన్లు నిండిపోయి డీలర్లు అప్పులపాలవుతున్నారు. **3. కృత్రిమ కొరత – రైతు కన్నీరు** సీజన్ మొదలయ్యే సమయానికి కంపెనీలు ఉద్దేశపూర్వకంగా యూరియా, డీఏపీ కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. తమ పాత స్టాక్, నాసిరకం సరుకును వదిలించుకోవడానికి డీలర్లను పావులుగా వాడుకుంటున్నాయి. ఫలితంగా రైతు సకాలంలో ఎరువులు అందక పంట చేనులోనే ఎండిపోయే పరిస్థితి.**మా ప్రధాన డిమాండ్లు** 'లింకు' విధానం వెంటనే రద్దు యూరియా సరఫరాకు ఎలాంటి షరతులు పెట్టవద్దు. రైతుకు కావాల్సిన ఎరువును మాత్రమే ఇవ్వాలి.గౌరవప్రదమైన మార్జిన్ పెరిగిన నిర్వహణ ఖర్చులకు తగ్గట్టుగా రిటైల్ డీలర్లకు కనీసం 8-10% న్యాయమైన మార్జిన్ కల్పించాలి.పారదర్శక సరఫరా ప్రతి జిల్లాకు, మండలానికి ఎంత స్టాక్ వచ్చింది, ఎవరికి ఇచ్చారో ఆన్‌లైన్‌లో పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి. మార్క్ ఫెడ్



ద్వారా గవర్నమెంట్ షాప్స్ కి ఇచ్చు రేట్స్ కంపెనీ వారు హోల్ సేల్ డీలర్స్ ద్వారా రిటైల్ డీలర్స్ కి ఇవ్వాలి. **తుది హెచ్చరిక:** ఇది కేవలం డీలర్ల సమస్య కాదు – గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మనుగడ ప్రశ్న, రైతు బతుకు ప్రశ్న. గందె వెంకటేశ్వర్లు అధ్యక్షులు పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ మరియు డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెల్: 9848293039

---

# కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం



**నడికూడ, మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లా రెడ్డి – శ్రీలత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఒడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా గోల్కొండ సదానందం మాట్లాడుతూ.. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న మల్లా రెడ్డి, తన కుటుంబ జీవితంలో కూడా ఇలాంటి మరెన్నో మైలురాళ్లను అధిగమించాలని, ఈ జంట నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం మల్లా రెడ్డి దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో కాంగ్రెస్ నాయకులు గాదె శంకరయ్య, ముక్కెర సురేష్ తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దంపతులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు అందజేశారు. మండలంలోని రాజకీయ ప్రముఖులు కూడా సోషల్ మీడియా వేదికగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి 50 కోట్ల నిధులు కేటాయించాలని వేంకి సిపిఐ వినతి





**కురవి మే12(పి.సి.డబ్ల్యూ న్యూస్):** రాజ్యసభ సభ్యులు ఎన్నికై కొరివికి మొదటిసారి వీరభద్ర స్వామి ఆలయానికి వచ్చిన శ్రీ వేం నరేందర్ రెడ్డిని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కొరవి ఆలయ అభివృద్ధిలో భాగంగా చెరువు సుందరీ కరణ గెస్ట్ హౌస్ నిర్మాణం మాడవీధుల అభివృద్ధి ఆధునిక సౌకర్యాలతో సత్రాలు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి 50 కోట్ల నిధులను విడుదల చేసే విధంగా ప్రయత్నం చేయాలని సిపిఐ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, బుర్ర సమ్మయ్య, దూది కట్ల సారయ్య కలగూర నాగరాజు, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లిలో ఘనంగా హనుమాన్ జన్మదిన వేడుకలు




**ములుగు మున్సిపాలిటీ (బండారుపల్లి) మే12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మున్సిపాలిటీబండారుపల్లి పరిధిలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జన్మదిన వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.**ముఖ్య కార్యక్రమాలు:**హోమం మరియు అభిషేకం: బసుకొండ రవీంద్ర చార్యులు గురుస్వామి గారి పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు సందీప్ చార్యులు గారు శాస్త్రోక్తంగా హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించారు.మహా అన్నదానం ఈ వేడుకల సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు.భక్తిగీతాలు, జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## దక్షిణ తెలంగాణ స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రూ నాయక్



**మహబూబాబాద్ జిల్లా మే 12(పి.సి.డబ్ల్యూ న్యూస్):** దక్షిణ తెలంగాణ ప్రాంతీయ స్థానిక సంస్థల రాష్ట్ర 2 ఆర్థిక సంఘం సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ఈ సందర్భంగా మాలోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ స్థానిక అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆదాయం వనరులను పెంపొందించే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ అన్నారు రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన.దక్షిణ తెలంగాణ స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సులో పాల్గొని మాట్లాడారు అనవసర వ్యాయాన్ని తగ్గించి ఆదాయం వనరుల ద్వారా రాబడిని పెంచుకుంటే స్థానిక సంస్థలు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించవచ్చు అన్నారు.

## దివ్యాంగుల శిక్షణ పాఠశాల ప్రారంభోత్సవం





**గంగాధర మే 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం ఈ రోజు రామడుగు జడ్.పి.హెచ్. ఎస్ స్కూల్ ఆవరణలో భవిత సెంటర్ దివ్యాంగుల శిక్షణ పాఠశాల బిల్డింగ్ మరియు భవిత సెంటర్ దివ్యాంగుల శిక్షణ పాఠశాల పిల్లల టాయిలెట్స్ లను ప్రారంభోత్సవం చేసిన మన రామడుగు సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొహీజ్ తోకలిసి ఎం ఈ ఓ రంగనాధ శర్మ డి ఈ కృష్ణ కుమార్ మరియు ఏఈ ముకుందం భవిత సెంటర్ టీచర్ తిరుమల మరియు జడ్.పి.హెచ్. ఎస్ ప్రధానోపాధ్యాయులు పద్మజ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి విన్నర్ స్కూల్ కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్ మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మరియు రామడుగు గ్రామ పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్,ఎం అరీఫ్,కర్నె శ్రీలత - శ్రీనివాస్,రాగం స్వప్న - రవి,చంద అనిల్ మరియు భవిత సెంటర్ పిల్లలు మరియు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు , పిల్లలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ మాట్లాడుతూ రామడుగు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని ఈ రోజు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ఆవరణలో భవిత సెంటర్ దివ్యాంగుల శిక్షణ పాఠశాల ప్రారంభోత్సవం చేసుకుని మునుముందు కూడా గ్రామ సర్పంచ్ గా పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

# ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### గ్రామీణ ప్రాంత మస్జిద్ ఇమామ్, అధ్యక్షుల అవగాహన సదస్సులో ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు

**కరీంనగర్ జిల్లా మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆవులను వధించకూడదని, ప్రభుత్వం నిషేధం విధించినపుడు, నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పుడునిబంధనలు ఉల్లంఘించకూడదని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ యావత్తు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని రేకుర్తి షేక్ ఖాన్ నగర్ మస్జిద్ లో మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా శాఖ



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రాంత ముస్లింలు, ఇమామ్, మస్జిద్ అధ్యక్షుల అవగాహన సదస్సులో ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ త్వరలో పవిత్ర బక్రీద్ మాసం రాబోవుతుందని, బక్రీద్ మాసంలో ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే పనులు, కార్యక్రమాలతో సమాజంలో నివసించే ఇతర ధర్మం ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని, ఆవిధంగా జీవించాలని మహానీయ మహమ్మద్ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయలకు పెట్టింది పేరని, ఇస్లాంకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు. బక్రీద్ లో పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించా లని కోరారు. బక్రీద్ మాసం దృష్ట్యా గోవులను ఈనెల రోజుల పాటు వార సంతల్లో విక్రయించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ హిఫ్జి, కలీమ్ షరీఫ్, ఇమ్రాన్ బేగ్, తౌహీద్, అబ్దుల్ రాఫె, ముఫ్తి జుబేర్, హాఫిజ్ ఫరీదోద్దిన్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

## రంగారావు పల్లె గ్రామంలో ఘనముగా హనుమాన్ జయంతి వేడుకలు





**గంగాధర మే 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల రంగారావుపల్లి గ్రామం లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దేవాలయంలో స్వామి వారికి చందనం, సింధూరం, తమలపాకులతో ప్రత్యేక అలంకరణ చేసి పాలభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. హనుమంతుడి భక్తి, ధైర్యం, నిస్వార్థ సేవకు ప్రతిక ఆలయ అర్చకుడు భక్తులతో చెప్పారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ విగ్రహ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచి దాసరి శంకరయ్య ఉపసర్పంచ్ దేవబహాదూర్ రెడ్డి గుడి చైర్మన్ సుద్దాల సత్యనారాయణ రెడ్డి కనపర్తి తిరుపతాచారి గంగాధర మల్లయ్య హనుమాన్ భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# సనాతన ధర్మం ప్రపంచంలో ప్రధాన మతంగా మారుతుంది

### అఖిల భారత ఇస్కాన్ ఉపాధ్యక్షులు హెచ్. జి. మహామాన్ ప్రభుజీ

**హైదరాబాద్, మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** పాశ్చాత్య దేశాలు తోపాటు అనేక దేశాలలో వేగంగా విస్తరిస్తున్న సనాతన ధర్మం భవిష్యత్తులో ప్రపంచంలో ప్రధాన మతంగా మారుతుందని అఖిల భారత ఇస్కాన్ ఉపాధ్యక్షులు హెచ్. జి. మహామాన్ ప్రభుజీ పేర్కొన్నారు. హైదరాబాద్, దూలపల్లి, డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థులకు గీత పారాయణం వేసవి శిక్షణ శిబిరం 11 రోజులపాటు ఇస్కాన్ కుకట్ పల్లి ఆధ్వర్యంలో జరిగాయి. మంగళవారం స్కూల్ ప్రాంగణంలో గీత పారాయణం వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో హెచ్. జి. మహామాన్ ప్రభుజీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పవిత్ర భగవద్గీత మానవాళికి ఒక జీవనాధారంగా విస్తృతంగా పరిగణించబడుతుందని, ఎందుకంటే ఇది దైనందిన జీవితంలోని భావోద్వేగ, నైతిక మరియు ఆచరణాత్మక పోరాటాలను ఎదుర్కోవడానికి ఆచరణాత్మకమైన, శాశ్వతమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, "ఆత్మసాక్షాత్కారానికి ఒక మార్గదర్శి"గా పనిచేస్తుందని తెలిపారు. భగవద్గీత కేవలం ఒక మత గ్రంథం మాత్రమే కాకుండా, నేటి సంక్లిష్ట ప్రపంచంలో వ్యక్తులు తమ జీవిత లక్ష్యాన్ని కనుగొనడానికి, ఒత్తిడిని



నిర్వహించుకోవడానికి మరియు నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడే ఒక తాత్విక మార్గదర్శియని అన్నారు. భగవద్గీత విద్యార్థులకు ఏకాగ్రత, ఒత్తిడి నిర్వహణ మరియు కర్తవ్యం వంటి ముఖ్యమైన జీవిత పాఠాలను అందిస్తుందని, తద్వారా ఇది విద్యావిజయానికి మరియు వ్యక్తిగత ఎదుగుదలకు ఒక విలువైన మార్గదర్శిగా నిలుస్తుందని, కావున రోజు విద్యార్థులు భగవద్గీత పారాయణం చేయాలనీ కోరారు. డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ డైరెక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ భగవద్గీత సార్వత్రిక సత్యాల సిద్ధాంతం, అలాగే నైతిక మరియు ఆధ్యాత్మిక వికాసానికి సంబంధించిన గ్రంథం అని, భగవద్గీతను పఠించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, తల్లితండ్రులు తమ పిల్లలకు భగవద్గీత ప్రాముఖ్యతను తెలియజేయాలి, ఎందుకంటే అది వారిలో ఆత్మపరిశీలన అలవాటును పెంపొందించడానికి మరియు జీవితం పట్ల ఆచరణాత్మక దృక్పథం వైపు వారిని నడిపించడానికి సహాయపడుతుందని అన్నారు. డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్





మాట్లాడుతూ భగవద్గీతలోని జ్ఞానం విద్యార్థి జీవితంలో నిజమైన వికాసానికి తోడ్పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు సంవత్సరాల నుండి డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ లో గీత పఠనం వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇస్కాన్ కుకట్ పల్లి అధ్యక్షులు మహా శిరింగ్ ప్రభుజీ మాట్లాడుతూ సానుకూల దృక్పథంతో సమతుల్య జీవితం గడపడం కోసం విద్యార్థులకు గత 38 సంవత్సరాలుగా గీత పఠనం శిక్షణ శిబిరాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ లో 70 మంది ఉపాధ్యాయులు, వాలంటీర్ లతో దాదాపు 260 మంది విద్యార్థులకు గీత పఠనం తోపాటు శ్లోక పఠనం, కీర్తనలు పాడడం, వైదిక కథలు, సంస్కారం, నాటకాలు, సాంప్రదాయ నృత్యాలలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. వందలాది మంది విద్యార్థులు హాజరైన ఈ కార్యక్రమానికి ధవళ్ చండే కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మే 12(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు తిరునగరి వెంకటాద్రి స్వామి, హర్షవర్ధన్ స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా విశ్వక్షేన ఆరాధనా పుణ్యాహ వాచానం ఫల, పుష్ప, పంచామృతాలు సుఘందద్రవ్యములతో అభిషేకం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. హనుమాన్ జన్మ దినోత్సవము సందర్భంగా ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య , గడప శేఖర్ , సిరిపురం శ్రీనివాస్ , సల్ల మల్లేశం , బూట్లకరుణాకర్, రాజేంద్రప్రసాద్ , రాజిరెడ్డి , సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం , కొట్టాల శ్రీనివాస్ , చిందం అంజి , చిందం మహేష్ లతోపాటు కాలనీ ప్రజలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.



## వృద్ధాప్యంలో ఎన్నో వెతలు.. వెల్నెస్ సెంటర్‌లో అన్నీ కష్టాలే..!






### • జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య, తాళ్ళూరి వేణు • పెన్షనర్ల ఆరోగ్యంతో చెలగాటం • సమస్యల సుడిగుండంలో ఖమ్మం మెడికల్ బోర్డు

**ఖమ్మం ప్రతినిధి, మే 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జీవితాంతం ప్రభుత్వ సేవలో తరించి, విశ్రాంత జీవనంలో ప్రశాంతతను కోరుకునే రిటైర్డ్ ఉద్యోగులకు ఖమ్మం వెల్నెస్ సెంటర్ భరోసానివ్వాల్సింది పోయి భయపెడుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పెన్షనర్లకు ఆరోగ్య ప్రదాయినిగా నిలవాల్సిన ఈ కేంద్రం, నేడు సమస్యల నిలయంగా మారి పెన్షనర్లను కన్నీటి పర్యంతం చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య, తాళ్ళూరి వేణు అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి బృందం ఈ సెంటర్‌ను సందర్శించినప్పుడు వెల్లడైన వాస్తవాలు విస్మయానికి గురిచేస్తున్నాయన్నారు. వెల్నెస్ సెంటర్ పనితీరుపై పెన్షనర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రధాన వైద్యులు ఉదయం 11 గంటలకే వెళ్ళిపోతుండటంతో, సుదూర ప్రాంతాల నుండి వచ్చే వృద్ధులు వైద్యం అందక వెనుతిరుగుతున్నారన్నారు. కనీసం రక్తపోటు (బీపీ) పరీక్షలు చేసే నాధుడు కూడా




లేకపోవడం శోచనీయమన్నారు. వందలాది మంది వచ్చే ఈ కేంద్రంలో పరీక్షలు చేసేందుకు కేవలం ఒకే ఒక వ్యక్తి ఉండటంతో గంటల తరబడి నిలబడలేక వృద్ధులు నీరసించిపోతున్నారన్నారు. అవసరమైన మందులు సకాలంలో సరఫరా కాకపోవడంతో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారు కూడా ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ విషయమై జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, టి. వేణు స్పందిస్తూ.. ఆసుపత్రి సూపరిండెంట్ నరేందర్ కి వినతి పత్రం సమర్పించారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నిబంధనల సాకుతో బాధ్యతల నుండి తప్పుకోకుండా, తక్షణమే పెన్షనర్ల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. **మంత్రి తుమ్మల చొరవ కోరుతున్న బాధితులు** ఆసుపత్రి సూపరిండెంట్ వివరణ ఇస్తూ.. డాక్టర్ల నియామకం, మందుల సరఫరా అంతా హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ పరిధిలో ఉందని, తమకు కేవలం పర్యవేక్షణ బాధ్యత మాత్రమే ఉందని నిస్సహాయత వ్యక్తం చేశారు. ప్రభుత్వ జోక్యం ఉంటేనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. "చివరి దశలో ఉన్న మాకు వెల్నెస్ సెంటర్ ఒక ఊరట కావాలి కానీ, శాపంగా మారకూడదన్నారు. ప్రభుత్వం స్పందించి, తక్షణమే పూర్తిస్థాయి వైద్యులను, సిబ్బందిని నియమించి, మందుల కొరతను తీర్చాలని కోరారు. జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మానవతా దృక్పథంతో స్పందించి, స్వయంగా మెడికల్ బోర్డును సందర్శించి ఈ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి" అని రిటైర్డ్ ఉద్యోగులు కోరుతున్నారు.జిల్లా నాయకులు ఎస్. పూర్ణచంద్రరా వు, సత్యనారాయణ, రామస్వామి, శంకర్, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య తదితరులు పాల్గొని తమ గళాన్ని వినిపించారు.

# హిందూ ఏక్తా యాత్ర సక్సెస్ చేయాలని కరపత్రాల పంపిణీ...





**కరీంనగర్ జిల్లా మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం చేపడుతున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ కరీంనగర్ పశ్చిమ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ,పశ్చిమ జోన్ ఇంచార్జ్ అడిచర్ల రాజు, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం హనుమాన్ జయంతి పురస్కరించుకొని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం రోజున నిర్వహిస్తున్న హిందూ ఏక్తయాత్రకు హిందూ బంధువులందరూ తరలిరావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పశ్చిమ జోన్ ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేశం ,అప్పల శ్రీనివాస్, బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు ఉదారపు విద్యాసాగర్, కాసం సంతోష్ రెడ్డి, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు లోని స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ బి రవి రాథోడ్ మంగళవారం ఆకాష్మిక తనిఖీలు**

**తొర్రూరు ప్రతినిధి, మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డా. బి. రవి రాథోడ్ తొర్రూరు పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొర్రూరు పట్టణంలోని నిర్మల్ హాస్పిటల్, గణేష్ స్కానింగ్ సెంటర్, పద్మావతి హాస్పిటల్ సహా పలు ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ పి సి పి ఎన్ డి టి చట్టం 1994 ప్రకారం స్కానింగ్ సెంటర్ల నిర్వహణకు సంబంధించి గర్భస్థ శిశువు లింగాన్ని స్కానింగ్ సమయంలో గానీ, ఆ తర్వాత గానీ వెల్లడించడం చట్టరీత్యా నేరం అని అన్నారు. ఎవరైనా సరే ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు . అన్ని స్కానింగ్ గదులు, వెయిటింగ్ హాళ్లలో లింగ నిర్ధారణ చేయబడదు అని సూచన బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు. శిక్షణ పొందిన, సర్టిఫైడ్ రేడియాలజిస్ట్ లేదా గైనకాలజిస్ట్ మాత్రమే గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయాలని సూచించారు.ప్రతి నెల 5వ తేదీ లోపు ఫారం- ఎఫ్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సమర్పించాలి. అదే రోజు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, బయో-మెడికల్ వేస్ట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతులు, ఫైర్ సేఫ్టీ పరికరాలు తప్పనిసరి. అన్ని ధృవపత్రాలను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు, ఫీజుల వివరాలు తెలిపే బోర్డులను ప్రధానంగా ప్రదర్శించాలన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై షోకాజ్ నోటీసులు జారీ చేయడం, లైసెన్సు రద్దు చేయడం, జరిమానా విధించడం వంటి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రవి రాథోడ్ స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విరాజిత, డాక్టర్ జ్వలిత, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ లోక్యా , మనోహర్ తదితరులు పాల్గొన్నారు.







# హౌస్ మ్యాపింగ్ పరిశీలన: మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్





**కల్లూరు, మే 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మునిసిపలిటీలో కొనసాగుతున్న సెన్సస్ ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ మ్యాపింగ్ విధానాన్ని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సిబ్బంది నిర్వహిస్తున్న వివరాల సేకరణ, మ్యాపింగ్ విధానాన్ని ఆయన పరిశీలించి సూచనలు అందించారు.సర్వే ప్రక్రియలో ప్రతి ఇంటి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి కమిషనర్ సూచించారు. ప్రజలతో సహృదయ భావంతో వ్యవహరిస్తూ అవసరమైన సమాచారాన్ని సేకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి సెన్సస్ ప్రాముఖ్యతను వివరించారు. హౌస్ మ్యాపింగ్ ద్వారా పట్టణ అభివృద్ధి ప్రణాళికలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన సమాచారం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.పరిశీలన కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ జిల్లెల్ల స్వాతి, మున్సిపల్ సిబ్బంది, ఫీల్డ్ ఇనుమురేటర్స్ సర్వేయర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దొంగలను పట్టించిన సీసీ కెమెరా ?.

**- సీసీ కెమెరాలు వల్ల ఎంతో మేలు జరుగుతుంది అంటున్న గ్రామస్తులు ?.**

**తొర్రూరు ప్రతినిధి, మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకముందు ఎక్కడైనా దొంగతనాలు జరిగితే అక్కడి పరిస్థితులను బట్టి పోలీస్ స్టేషన్ కు వెళ్ళటం కానీ గ్రామ సర్పంచికి విన్నవించడం గాని జరుగుతుంది అని సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేసిన అనంతరం చాలా ఇబ్బందులు తొలగినట్లు గ్రామస్తులు పేర్కొనడం విశేషం. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని గ్రామాలలో పోలీసులు గతంలో సీసీ కెమెరాల వల్ల జరిగే లాభనష్టాల గురించి గ్రామస్తులకు గతంలో అవగాహన కల్పించారని సీసీ కెమెరాలు ఏర్పాటు ఎవరు పెద్దగా పట్టించుకోలేదని ఇప్పుడు వాటి వల్ల ఎన్నో ఉపయోగాలున్నట్లు పేర్కొనడం విశేషం. ఇక్కడ దొంగతనం జరిగిన ఈ గ్రామంలో మొత్తం 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. అసలు విషయానికి వస్తే గ్రామంలో గొర్రెల యజమానులు వారు ఏర్పాటు చేసుకున్న కంచలో పల గొర్రెలను వేసి జాలీలను తాడుతో బిగించడం వారికి అలవాటు. ప్రతిరోజు మాదిరిగానే మూగజీవాల యజమాని తనకున్న మేకపోతును ఒంటరిగా కట్టి వేయడం జరిగిందని తెల్లవారి లేచి చూస్తే సరికి అక్కడ తనకున్న మేకపోతు కనిపించలేదని సమాచారాన్ని గ్రామ సర్పంచ్ కు విన్నవించినట్లు తెలిపారు?. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆధారంగా ఆ ప్రాంతానికి దగ్గరలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ ను పరిశీలించగా ఒక వ్యక్తి ఆ మేకపోతును దొంగలించి తీసుకపోవటం జరిగిందని అది అదే గ్రామానికి చెందిన వ్యక్తి కావడం తెల్లవారి ఉదయం అతన్ని దగ్గరికి వెళ్లి చూడగా మేకపోతు వారి ఇంట్లోనే ఉన్నట్లు గమనించిన సదరు యజమాని గ్రామపంచాయతీ కార్యాలను తీసుకురావడం జరిగిందని అన్నారు. తను మేకను దొంగలించినందుకు మేకను తిరిగిస్తూ పదివేల రూపాయల జరిమానా విధించి రైతుకు ఇప్పించినట్లు మరోసారి దొంగతనాలు చేసిన సీసీ కెమెరాలు లో రికార్డు అవుతాయని ఆలోచన గ్రామస్తులకు కల్పించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ గ్రామంలో మొత్తం 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామం ప్రారంభంలో ఒకటి గ్రామం చివర్లో ఒకటి ప్రధాన కూడలిలో కొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు ఎవరు ఎటు వెళ్లాలన్న పరిచయం లేని వ్యక్తులు ఎవరైనా గ్రామంలో సంచరిస్తున్నట్లు కనపడితే వారు గ్రామ సర్పంచికి కానీ పోలీస్ స్టేషన్ లో కానీ విషయాన్ని తెలియపరచాలని గ్రామ సర్పంచ్ గ్రామస్తులకు తెలిపినట్లు సమాచారం. ఇదంతా మహబూబాబాద్ జిల్లా తోరూర్ మండల కేంద్రంలోని ఒక గ్రామపంచాయతీలో జరిగిన సంఘటన ఇది. ఆ గ్రామాన్ని సందర్శించడానికి వెళ్లిన పిసిడబ్ల్యూ న్యూస్ జర్నలిస్టుకు గ్రామస్తులు కొందరు ఈ విషయాన్ని వెల్లడించారు?.




# జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు



**తొర్రూరు ప్రతినిధి, మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను తొర్రురు పట్టణ మండల పెద్దవంగర మండలాల ప్రజాప్రతినిధులతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు..పాలకుర్తి నియోజకవర్గం లోని వరి ధాన్యం, మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాల నిర్వహణను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై సానుకూలంగాస్పందించిన కలెక్టర్ రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, రైతులు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్రం వైఫల్యం: తోర్తి అరవింద్

**• కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం**

**కరీంనగర్ జిల్లా మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే నీట్ 2026 పరీక్షలో ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణలు వెలుగులోకి రావడంతో యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపద్యేక్షులు తోర్తి అరవింద్ ఆధ్వర్యం లో అల్గునూరు చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తోర్తి అరవింద్ మాట్లాడుతూ.. విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి సిద్ధమవుతుంటే, పరీక్షల నిర్వహణలో జరుగుతున్న నిర్లక్ష్యం మరియు అవకతవకలు వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.ఈ నేపథ్యంలో, నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, విద్యార్థుల భవిష్యత్తుపై నిర్లక్ష్య వైఖరి అవలంబించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు ఎన్నో ఆశలతో పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రశ్నాపత్రాల లీకేజీలు వారి శ్రమను వృథా చేస్తున్నాయి. పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోంది అని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, నీట్2026 పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్, కరీంనగర్ పట్టణ ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, ఆశిష్, కొమ్మ శ్రీనివాస్, రేవంత్ సాయి, సాయి దేవ హర్ష, పలువురు నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల శ్రమకు గుర్తింపునివ్వండి


**• గ్రీవెన్స్ డేలో జిల్లా మేనేజర్‌కు మొర • పదోన్నతుల్లో పారదర్శకత ఉండాలి.. కార్మికుల కష్టాలను తీర్చాలి • టీజీఎస్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ జిల్లా చైర్మన్ మెరుగు రవీంద్రనాథ్**

**ఖమ్మం ప్రతినిధి, మే 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాత్రింబవళ్లు ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ కార్మికుల శ్రమ వెనుక ఎన్నో కష్టాలు, కన్నీళ్లు ఉన్నాయని, సంస్థ బాగుకోసం నిరంతరం శ్రమించే ఈ "చక్రాల సారథుల" హక్కులకు భంగం కలగకూడదని, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని టీజీఎస్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) జిల్లా చైర్మన్ మెరుగు రవీంద్రనాథ్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ విసి అండ్ ఎండి ఆదేశాల మేరకు ప్రతి నెల రెండవ మంగళవారం నిర్వహించే 'గ్రీవెన్స్ డే' సందర్భంగా మంగళవారం ఖమ్మం జిల్లా మేనేజర్ సరి రామ్‌ను టీఎంయూ జిల్లా చైర్మన్ మెరుగు రవీంద్రనాథ్ తో పాటు యూనియన్ ప్రతినిధులు కలిసి కార్మికుల ఆవేదనను వినతిపత్రం రూపంలో అందజేశారు.సీనియారిటీ జాబితాలో అవకతవకలున్నాయని న్యాయం చేయాలని విన్నవించారు. జిల్లా టీఎంయూ చైర్మన్ మెరుగు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యంగా ఏడీసీ ప్రమోషన్ల అంశం చర్చకు వచ్చింది. పదోన్నతుల సీనియారిటీ జాబితాలో కొన్ని అవకతవకలు జరిగాయని, అర్హులైన వారికి అన్యాయం జరుగుతోందని నాయకులు జిల్లా మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. "సంస్థను నమ్ముకుని ఏళ్ల తరబడి సేవ చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతుల విషయంలో అన్యాయం జరిగితే వారి మనోధైర్యం దెబ్బతింటుందన్నారు. సీనియారిటీ లిస్ట్‌ను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా న్యాయం చేయాలి" అని రవీంద్రనాథ్ కోరారు.శ్రీ కేవలం పదోన్నతులే కాకుండా, క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న మరికొన్ని పని ఒత్తిడి సంబంధిత సమస్యలను కూడా నాయకులు వినతిపత్రంలో పొందుపరిచారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా మేనేజర్ సరి రామ్ అత్యంత సానుకూలంగా స్పందించారు. కార్మికుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, సీనియారిటీ జాబితాను పునఃసమీక్షించి ఎవరికీ అన్యా యం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్మి కులు సంతోషంగా ఉంటేనే సంస్థ ప్రగతిపథంలో పయనిస్తుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో వెనకడుగు వేయబోమని మేనేజర్ భరోసా ఇవ్వడంతో ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. యూనియ న్ నాయకులు, కార్యకర్తలు, పలువురు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డు ఆధారంగా 24 గంటల్లో ఆదాయ ధృవీకరణ పత్రం జారీ చేయాలని ప్రజల విజ్ఞప్తి..



To
The District collector
Prajavani
Karimnagar
Dt:- 11/05/2026.

Sub:- Issue Income certificates Transparently within 24hrs.

Annemalla. Suresh contested 52 Division corporator raise public issue Income certificate, at present unnecessary delay is taking place, even after Applicants Apply through Online Meseva.

Income certificate should be issued within 24 hrs based on Applicant's Ration card (FSC) details. People depend on Income certificate for scholarship, loans, medical reimbursement govt schemes. Delay in issuing certificate causing trouble to them.

For Income certificate need Applicants Aadhaar card, passport size photo, Ration card (FSC) and Application form.

When we enter Applicant aadhar card no. in meseva 'income login, the software system scans 360° and gets Approve, if he has Ration card (FSC). If not it doesn't Accepts, by this way applicant gets Income certificate within 24 hrs from his locality Revenue mandal.

Attachments:- 1) Aadhar card
2) Ration card.
3) Application form.

Annemalla. Suresh
MIM contested corporator
52 Division, Mcle
Karimnagar.

**కరీంనగర్ టౌన్ మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** రేషన్ కార్డు ఉన్న దరఖాస్తుదారులకు ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేసే ప్రక్రియలో ఆలస్యం జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన పత్రాలన్నీ సమర్పించినప్పటికీ, అనవసర జాప్యం వల్ల కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు పేర్కొంటున్నారు. రేషన్ కార్డు ఇప్పటికే కుటుంబ ఆర్థిక స్థితిని సూచించే అధికారిక పత్రం కావడంతో, అదే ఆధారంగా సంబంధిత అధికారులు 24 గంటలలోపే ఆదాయ ధృవీకరణ పత్రం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మీ సేవ ద్వారా వచ్చే దరఖాస్తులను వేగంగా పరిశీలించి, పారదర్శకంగా మరియు సమయపాలనతో 24 గంటల్లో ఆదాయ ధృవీకరణ పత్రాలు అందించాలంటూ ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జలధార జలహారతి పనులతో భూగర్భ జలాల పెంపు

## చెరువుల అనుసంధానం ద్వారా రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో "జలధార జలహారతి" కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం జరుగుతుందని, తద్వారా చెరువుల అనుసంధానం చేసి రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న జలధారజలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమయాజులపల్లె చెరువులో చేపట్టిన పూడికతీత పనులను కలెక్టర్ ప్రారంభించి అక్కడ చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సోమయాజులపల్లె చెరువులో చేపట్టిన పూడికతీత పనులను పరిశీలిస్తూ ఎక్కువ మంది ఉపాధి హామీ శ్రామికులకు ఉపాధి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. ఇక్కడ చేపడుతున్న పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. చెక్ డ్యామ్ మరమ్మతులకు సంబంధించిన ఎస్టిమేట్ లు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జల హారతి కార్యక్రమంలో భాగంగా మొత్తం 4,100 పనులను గుర్తించామని, అందులో 2,100 పనులకు మంజూరు చేశామన్నారు. ఇప్పటికే 1,100 పనులు గ్రౌండింగ్ దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల స్థాయిని పెంచడం, చెరువులను నింపడం, రైతులకు సాగునీరు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సోమయాజులపల్లె చెరువు నీటి విస్తీర్ణం సుమారు 8.5 ఎఫ్‌టీఎం సామర్థ్యంతో ఉండగా, కొమరోలు ప్రాంతం నుండి వచ్చే ఫీల్డ్ వాటర్‌ను రాజుకత్వ కాలువ ద్వారా వర్షాకాలంలో చెరువులోకి మళ్లించేలా ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. చెరువులో నీరు సమృద్ధిగా నిల్వ చేసిన అనంతరం అదనపు నీటిని కొమ్మచెరువుకు వెళ్తాయని, అక్కడి నుండి నంద్యాల జిల్లాలోని మంచాలకట్ట చెరువుకు నీటిని పంపించే విధంగా చెరువుల అనుసంధానం చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. చెరువుకు చెరువు అనుసంధానం ద్వారా వర్షపు నీరు వృథా కాకుండా నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాల పెంపు సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ చెరువుకు సంబంధించిన పూడికతీత పనుల కోసం సుమారు 9.60 లక్షల రూపాయల లేబర్ కాంపోనెంట్ బడ్జెట్‌ను కేటాయించమన్నారు. దీని ద్వారా 3,వేల పనిదినాలను కల్పిస్తున్నామన్నారు.. ప్రతిరోజూ సుమారు 100 మంది కూలీలు ఇక్కడ పనిచేస్తున్నారని, వీరికి 30 రోజుల పాటు ఉపాధి లభిస్తుందన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, స్థానిక కూలీలకు ఉపాధి కూడా దొరుకుతుందన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా చెరువుల పూడికతీత, ముళ్ళ పొదల తొలగింపు, ఫీడర్ ఛానళ్ల శుభ్రపరిచే పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో నిండే చెరువులకు సంబంధించిన వాగులు, కాలువలు, ఫీడర్ ఛానళ్లను శుభ్రపరిచడం ద్వారా అన్ని చెరువులు పూర్తిస్థాయిలో నిండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధి హామీ శ్రామికులు ఉదయం 6 గంటలకే పనులకు హాజరై, ఉదయం 10 గంటలలోపు పనులు ముగించుకుని తిరిగి వెళ్లేలా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులను శ్రామికులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొన్ని ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ వంటి పనులు యంత్రాలతో చేయాల్సిన అవసరం ఉందని, వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి చెరువును పూడికతీత చేసి, ఫీడర్ చానళ్లను పునరుద్ధరి ంచి, వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి కర్నూలు ఆర్డీఓ అనురాధ, డ్వామా పిడి నరసింహా రెడ్డి, డ్వామా ఏపిడి పద్మ, ఓర్వకల్లు తహశీల్దార్ విద్యా సాగర్. సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఆధ్యాత్మిక పారవశ్యం..

**● కొలువుదీరనున్న అమ్మవారు! ● నేడే పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ● భక్తుల మధ్యకు రానున్న మంత్రి పొంగులేటి**



**ఖమ్మం ప్రతినిధి, మే 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట నేడు భక్తి సాగరంలో ఓలలాడుతోంది. గ్రామీణ సంస్కృతికి, ఆచారాలకు ప్రతీకగా నిలిచే శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం నాటి వేడుకల్లో భాగంగా రామన్నపేట వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ప్రతి ఇల్లు ఒక దేవాలయమై, ప్రతి గడప భక్తిని చాటిచెప్పింది. **జల బిందెలతో భక్తజన సంద్రం.. పునీతమైన వీధులు** ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నెత్తిన జల బిందెలు ధరించి, భక్తి శ్రద్ధలతో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. పాలాభిషేకాలు, నదీ స్నానాలు, గ్రామ ఊరేగింపుతో డివిజన్ అంతా పునీతమైంది. ఈ వేడుక కేవలం ఒక విగ్రహ ప్రతిష్ఠగా కాకుండా, అందరినీ ఏకం చేసే ఒక సామాజిక వేడుకలా మారి ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. **సుముహూర్తాన ప్రాణప్రతిష్ఠ.. లోక కళ్యాణమే లక్ష్యం** భక్తులందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆ పుణ్యఘట్టం బుధవారం ఉదయం ఆవిష్కృతం కానుంది. ముహూర్తం : ఉదయం 9 గంటల 24 నిమిషాలకు, వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున పెద్దమ్మ తల్లి, పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల విగ్రహ ప్రతిష్ఠా పన జరగనుంది. ఈ చారిత్రక ఘట్టానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకోనున్నారు. యంత్రస్థాపన, ప్రాణప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరికీ భారీ స్థాయిలో మహా అన్నదానం ఏర్పాటుచేశారు. "దైవ చింతన మనిషికి మానసిక ప్రశాంతతను ఇవ్వడమే కాకుండా, సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తుంది" అని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక యజ్ఞంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు.

# పచ్చని కర్నూలు లక్ష్యంగా 45 లక్షల మొక్కలను నాటే విధంగా చర్యలు: జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి.



**కర్నూలు మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** పచ్చని కర్నూలు లక్ష్యంగా జిల్లాలో 45 లక్షల మొక్కలను నాటే విధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామంలోని కాల్వబుగ్గ నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం పచ్చదనం 36 శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 6 శాతం మాత్రమే ఉందన్నారు. అందుకే ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు అన్ని శాఖలను సమన్వయం చేస్తూ కార్యాచరణ రూపొందించామన్నారు. డ్వామా ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు, మిగిలిన 25 లక్షల మొక్కలను వివిధ సంస్థలు, విద్యా సంస్థలు మరియు ఇతర విభాగాల సహకారంతో నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డ్వామా వారు మొక్కల పెంపకానికి సంబంధించి ఇప్పటికే 3 ప్రధాన నర్సరీలలో భారీ స్థాయిలో మొక్కల పెంపకం చేపట్టారన్నారు. ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ నర్సరీలో 3 లక్షల మొక్కల పెంపకం జరుగుతుండగా, ఆలూరు ప్రాంతంలో సుమారు 3.5 లక్షల మొక్కలు, బనవాసి ప్రాంతంలో 3 లక్షలకు పైగా మొక్కల పెంపకం కొనసాగుతోందన్నారు. అదే విధంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో కూడా 10 లక్షలకు పైగా మొక్కలను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సీతాఫలం, టేకు, నేరేడు, ఉసిరి, చింత, కానుగ, వేప వంటి పర్యావరణానికి ఉపయోగకరమైన మొక్కల విత్తనాలను పెంచుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి మొక్కల నాటకానికి అనువుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, రహదారుల పరిసర ప్రాంతాల్లో మొక్కల నాటకం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు కూడా మొక్కలను అందజేసి ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను పెంచేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. మున్సిపల్ పరిధిలో ప్రతి దుకాణానికి ఒక మొక్క అందజేసి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే రోడ్ల వెంట కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 45 లక్షల మొక్కలను నాటి వాటిని సమర్థవంతంగా సంరక్షించగలిగితే కనీసం ఒక శాతం పచ్చదనం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మొక్కల ను నాటడం మాత్రమే కాకుండా వాటిని కాపాడి పెంచడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రానున్న జూన్ నెలలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున అదే సరైన సమయంగా భావించి విస్తృత స్థాయిలో మొక్కల నాటడం చేపట్టాలన్నారు. నేటి తరానికి పర్యావరణాన్ని బహుమతిగా అందించే బాధ్యత మనందరిపైనా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి కర్నూలు ఆర్డీఓ అనురాధ, డ్వామా ప్రాజక్టు డైరెక్టర్ నరసింహ రెడ్డి, ఏ.పి.డి పద్మ, ఓర్వకల్లు తహశీల్దార్ విద్యా సాగర్, ప్లాంటేషన్ మేనేజర్ నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాల్లో భాగంగా యోగ పై అవగాహన కార్యక్రమం



**రామన్నపేట మే 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండవ రోజు విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు విద్యార్థులకు యోగ పట్ల అవగాహన కలిగించడమే కాకుండా డిగ్రీ తర్వాత పోటీ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ యోగ ఆరోగ్యాన్ని ఎంతో మెరుగుపరుస్తుందని,జీవన విధానంలో యోగాను కూడా ఒక భాగంగా చేసుకున్నప్పుడే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. పీజీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆ పరీక్షల పట్ల కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె. చిన్నబాబు, డాక్టర్ జి. సునీత అవగాహన కలిగించారు. కార్యక్రమ ఇన్చార్జి, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ ఎం. రవీందర్ రావు విద్యార్థులకు, అధ్యాపకులకు యోగాసనముల పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ సభ్యులు యం. అనిత, టి.శ్రీనివాస్, పరిపాలనాధికారి జి. కరుణాకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ రత్న మంజుల, డాక్టర్ లక్ష్మీ నీలిమ, డాక్టర్ తందు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, ఎస్. బాలరాజు,జె.నరేశ్ ఎ..ఆంజనేయులు, రాధికతో పాటు కార్యాలయ సిబ్బంది కరుణాకర్ రెడ్డి, ఫయాజ్, షరీఫ్, శ్రీదేవి, రాంబాబు, కిరణ్, నవీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో భక్తుల ఆకలి కేకలు

**● కుంభాభిషేకం వేళ**

**అధికారుల ఘోర వైఫల్యం**







**చక్రాయపేట మే 12(పిసిడబ్ల్యూ న్యూస్):** కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గండి ఆంజనేయస్వామి సన్నిధిలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా భక్తులకు చేదు అనుభవం ఎదురైంది.ఐదేళ్ల విరామం తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుంభాభిషేకం కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.వేలాది మంది భక్తులు వస్తారని ముందే తెలిసినప్పటికీ,దానికి అనుగుణంగా అన్నదాన కౌంటర్లు పెంచకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భోజనశాల వద్ద సాధారణ భక్తులు గంటల తరబడి వేచి ఉన్నా ఫలితం లేకుండా పోయింది.కేవలం సేవకులుగా వచ్చిన వారు,ఆలయ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు మాత్రమే భోజనం సులభంగా అందుతోందని, సామాన్య భక్తులను పట్టించుకునే నాథుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండ తీవ్రతకు తోడు ఆకలితో చిన్న పిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల నిర్లక్ష్యం భక్తులకు నరక దర్శనం చేయించింది.గండిలో భోజనం దొరకక, చేసేదేమీ లేక నిరాశతో వెనుదిరుగుతున్న భక్తులకు వేంపల్లి సమీపంలోని శ్రీకృష్ణ మందిర నిర్వాహకులు అండగా నిలి చారు.అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం భక్తుల ఆకలి తీర్చింది.

మరికొందరు భక్తులు కడుపు మార్చుకుని ఖాళీ కడుపుతోనే ఇళ్లకు తిరుగు ప్రయాణ మయ్యారు.అట్టహాసంగా ఏర్పాట్లు చేశామని గొప్పలు చెప్పుకునే అధికారులు కనీసం భక్తులకు అన్నం పెట్టడంలో ఎందుకు విఫలమయ్యారు? ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఇంత పెద్ద కార్యక్రమానికి ముందస్తు ప్రణాళిక ఏదీ? అని భక్తులు నిలదీస్తున్నారు.పలు అభి వృద్ధి పనులు చేశామని ప్రచారం చేసుకుంటున్న యం త్రాంగం, భక్తుల ప్రాథమిక అవసరమైన భోజన వసతి ని గాలికొదిలేయడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





# మాజీ ఛాంపియన్‌కు వైల్డ్ కార్డ్.. టాప్ సీడ్స్‌కు తిప్పలేనా..!

మట్టికోర్టు పోరాటాలకు నెలవైన ఫ్రెంచ్ ఓపెన్ (ఖీతీవఅష్త్ర రాజూవఅ)కు మరో ఆరు రోజులే ఉంది. ఇప్పటికే టాప్ సీడ్స్ జన్నిక్ సిన్నర్, జ్వెరెవ్, స్వియాటెక్‌లు తమవైన వ్యూహాలతో బిజీగా ఉండగా.. టోర్నీని మరింత ఆసక్తిగా మార్చేందుకు నిర్వాహకులు వైల్డ్ కార్డ్ ఎంట్రీలు ఖరారు చేశారు. మాజీ ఛాంపియన్ స్టాన్ వావ్రింకా , ఒకప్పటి సెమీస్ ఆడిన గేల్ మోన్‌ఫిల్స్‌కు ఆడే అవకాశమిచ్చింది. మహిళల విభాగంలో ఎనిమిది మంది వైల్డ్ కార్డ్ ఎంట్రీతో ఫ్రెంచ్ ఓపెన్ ఆడనున్నారు. రొలాండ్ గరోస్ టోర్నమెంట్‌కు వైల్డ్ కార్డ్ ఎంట్రీ సాధించిన వెటరన్ వావ్రింకా ప్రస్తుతం 125వ ర్యాంక్. కానీ, ఈ ఈవెంట్లో అతడు గుర్తుండిపోయే ప్రదర్శనలు చేసిందుకు ఈసారి నిర్వాహకులు అవకాశమిచ్చారు. 2015లో క్వార్టర్స్‌లో రోజర్ ఫెదరర్‌ను ఓడించిన ఉత్సాహంతో.. ఫైనల్లో నొవాక్ జకోవిచ్‌ను చిత్తు చేసి టైటిల్ కొల్లగొట్టాడీ స్విట్జర్‌లాండ్ స్టార్. గేల్ విషయానికొస్తే.. ఈ ఫ్రెంచ్ ఆటగాడు 2008లో సెమీస్ వరకూ వెళ్లాడు. కానీ, ఫెదరర్ జోరుకు నిలవలేక చేతులెత్తేశాడు.

# సవాల్ విసిరి చతికిలబడిన పాకిస్థాన్..

## తొలి విజయంతో చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్..!

సొంతగడ్డపై తామెంత ప్రమాదకరమో బంగ్లాదేశ్ (దీుఅస్త్రశ్రీుఖవంష్త్ర) జట్టు మరోసారి నిరూపించింది. తొలి టెస్టులో పాకిస్థాన్ బ్యాటర్లను వణకిస్తూ భారీ విజయాన్నందుకుంది. 'దమ్ముంటే మా ముందు దమ్ముంటే మా ముందు 70 ఓవర్లలో 260పైగా లక్ష్యాన్ని నిర్దేశించండి' అని సవాల్ విసిరిన సల్మాన్ అఘాతల పొగరను అణచివేస్తూ రెండు టెస్టుల సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లింది. మొదటి ఇన్నింగ్స్‌లో కాస్తో కూస్తో పోరాడిన పాక్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కుప్పకూలింది. నహిద్ రానా (5-40) బంతితో చెలరేగిన వేళ బంగ్లా 104 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా స్వదేశంలో పాక్‌పై బంగ్లాదేశ్ మొదటి విజయంతో చరిత్ర సృష్టించింది.ఢాకా టెస్టులో ఆతిథ్య బంగ్లాదేశ్ ధాటికి పాకిస్థాన్ నిలువలేకపోయింది. 268 పరుగుల స్వల్ప ఛేదనలో బ్యాటర్ల వైఫల్యంతో పాక్ కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో నహిద్ రానా(5-40) ఐదు వికెట్లతో బంగ్లాదేశ్ విజయంలో కీలకమయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో పట్టుదలగా ఆడిన పాక్ ఆటగాళ్లు ఏమో ఒందో ఏమో రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తేలిపోయారు.





# అక్షర్ పటేల్‌కు భారీ జరిమానా..



ధర్మశాల: ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ బిసిసిఐ షాకిచ్చింది. సోమవారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌పై థ్రిల్లింగ్ విక్టరీ సాధించిన ఆనందంలో ఉన్న అక్షర్ పటేల్‌కు భారీ జరిమానా పడింది. స్లో ఓవర్-రేట్ కారణంగా ఐపిఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం అక్షర్‌కు రూ.12 లక్షల జరిమానా విధించారు. ఐపిఎల్ 2026 సీజన్ లో స్లో ఓవర్-రేట్ సమస్యలు పదేపదే చర్చనీయాంశంగా మారాయి. ఈ సీజన్‌లో పలువురు కెప్టెన్లు క్రమశిక్షణా చర్యలను ఎదుర్కొన్నారు. ఇప్పటికే శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యాలకు స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా ఎదుర్కొన్నారు.కాగా, మ్యాచ్ విషయానికి వస్తే.. పంజాబ్ నిర్దేశించిన 211 పగరుల లక్ష్య ఛేదనలో మొదట తడబడిన ఢిల్లీ.. తర్వాత పుంజుకుని అద్భుత విజయాన్ని అందుకుంది. 19 ఓవర్లలోనే 7 వికెట్లు కోల్పోయి ఢిల్లీ 216 పరుగుల చేసి థ్రిల్లింగ్ విక్టరీని అందుకుంది. ఢిల్లీ బ్యాటర్లలో కెప్టెన్ అక్షర్ పటేల్(56), డేవిడ్ మిల్లర్(51) అర్ధ శతకాలతో రాణించగా.. చివర్లలో అశుతోష్(24), మధవ్(18 నాటౌట్), అకిబ్(10 నాటౌట్) మెరుపులు మెరించడంతో ఢిల్లీ మరో ఓవర్ మిగిలుండగానే మూడు వికెట్ల తేడాతో గెలుపొందింది.

# కలల కప్ కోసం పకడ్బందీగా.. ఆల్‌రౌండర్లతో సఫారీ స్క్వాడ్..!



మహిళల టీ20 ప్రపంచకప్ సమీపిస్తుండడంతో దక్షిణాఫ్రికా బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. గత సీజన్‌లో రన్నరప్‌తోనే సరిపెట్టుకున్నా.. ఈసారి టైటిల్ లక్ష్యంగా మంగళవారం లారా వొల్వార్డ్ కెప్టెన్‌గా పటిష్టమైన బృందాన్ని ఎంపిక చేసింది. పొట్టి ఫార్మాట్‌లో రాణిస్తున్న15 మందికి చోటు దక్కగా.. వీరిలో సీనియర్ పేసర్ షబ్నిం ఇస్మాయిల్ కూడా ఉంది. వరల్డ్‌కప్ కోసం వీడ్కోలు వెనక్కి తీసుకున్న ఆమె మెగా ఈవెంట్‌లో సఫారీ పేస్ దళాన్ని నడిపించనుంది.అందని ద్రాక్షలా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీని పట్టేసేందుకు దక్షిణాఫ్రికా సిద్ధమవుతోంది. నిరుడు భారత గడ్డపై వన్డే ప్రపంచకప్‌లో అదిరే ఆటతో ఫైనల్ చేరినా.. అనూహ్యంగా తడబడిన సఫారీ సైన్యం.. ఈసారి టైటిల్ లక్ష్యంగా స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. అనుభవజ్ఞురాలైన లారా వొల్వార్డ్ కెప్టెన్సీలో పొట్టి ప్రపంచకప్‌ను తన్నుకుపోవడానికి వస్తోంది. వన్డే ప్రపంచకప్ ఆడిన చాలామందికి పొట్టి కప్ ఆడబోతున్నారు. కానీ, గత సీజన్‌లో సఫారీ టీమ్ ఫైనల్ చేరడంలో కీలకమైన అనెకే బాస్చ్ మాత్రం ఈ ఎడిషన్‌కు ఎంపికవ్వలేదు.



# టీ20 ప్రపంచకప్ 2026.. దక్షిణాఫ్రికా జట్టు ప్రకటన

**న్యూఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచకప్ 2026 కోసం దక్షిణాఫ్రికా తమ జట్టును ప్రకటించింది. లారా వోల్వార్డ్ జట్టుకు నాయకత్వం వహించనుంది. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న సీనియర్ ఫాస్ట్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ జట్టులో చోటు దక్కించుకుంది. 37 ఏళ్ల షబ్నిమ్ 2023లో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పి.. తన నిర్ణయాన్ని మళ్లీ వెనక్కి తీసుకుంది. అలాగే, గత ఏడాది తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, జట్టులో చేరిన మాజీ కెప్టెన్ డేన్ వాన్ నీకెర్క్ కూడా అవకాశం ఇచ్చారు. వీరితోపాటు టాజ్మిన్ బ్రిట్స్, సునే లూస్, క్లో ట్రయాన్, అయబోంగా ఖాకా వంటి పలువురు అనుభవజ్ఞులైన క్రీడాకారిణులకు జట్టులో చోటు దక్కింది. దక్షిణాఫ్రికా మహిళల టీ20 జట్టు: లారా వోల్వార్ట్ (కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, నాడిన్ డి క్లెర్క్, అన్నరీ డెర్క్‌సెన్, షబ్నిమ్ ఇస్మాయిల్, సినాలో జాఫ్తా (ఔఖ), మారిజాన్నే కప్, అయాబొంగా ఖాకా, సునే లూస్, కరాబో మెసో (ఒఎ), నోన్‌కులులేకో మ్లాబా, కైలా ఫ్లోక్‌హుక్, కైలా ఫ్లోక్‌హుక్, నీకెర్క్.

# మా ప్లానింగే కొంపముంచింది: శ్రేయస్




హైదరాబాద్: ఐపిఎల్‌లో ప్రథమార్ధంలో వరసగా ఆరు మ్యాచ్‌లో గెలిచి పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో తొలి స్థానంలో ఉంది. ద్వితీయ ఆర్ధంలో వరసగా నాలుగు మ్యాచ్‌లలో ఓటమి చవిచూసి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలోకి పడిపోయింది. ఇప్పుడు ప్లే ఆఫ్స్‌కు చేరుకోవడం కష్టం మారింది. మిగిలిన మూడు మ్యాచ్ లలో గెలిస్తేనే పంజాబ్ ప్లేఆఫ్స్ కు చేరుతుంది. ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ ఓడిపోయింది. పంజాబ్‌పై ఢిల్లీ మూడు వికెట్ల తేడాతో గెలిచింది. పంజాబ్ తొలుత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోఏయి 216 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ సందర్భంగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మీడియాతో మాట్లాడారు.ఈ వికెట్ 210 పరుగులు చేయడం అనేది పెద్ద టార్గెట్ అని చెప్పుకొచ్చాడు. బౌన్స్‌లో మార్పుతో పాటు సీమ్ అవుతుండడంతో తాము 30 పరుగులు ఎక్కువ చేశామని అనిపించిందన్నాడు. పిచ్ సీమర్లకు బాగా అనుకూలించడంతో పేసర్లతోనే బౌలింగ్ చేయించానని, దీంతో చాహల్ పక్కన పెట్టానని శ్రేయస్ వివరించారు. పేస్ బౌలింగ్‌లో వికెట్ల రాకపోవడంతో కెప్టెన్ గా తాను విఫలమయ్యాయని తెలియజేశాడు.

డెత్ ఓవర్లలో హార్డ్ లెంగ్త్‌కే కట్టుబడి ఉన్నామని, క్రీజులోకి వచ్చిన బ్యాటర్‌కు షార్ట్ ఆఫ్ బంతులు వేయడంతో పాటు హార్డ్ లెంగ్త్ పై ఎక్కువగా బంతులు వేయించానని శ్రేయస్ పేర్కొన్నాడు.

మా ప్లానింగ్‌లో లోపంతో పాటు ఎగ్జిక్యూషన్‌లో పర్‌ఫెక్ట్‌గా లేదన్నారు. యుజ్వేంద్ర చాహల్‌తో బౌలింగ్ చేయించకపోవడం ఓటమికి కారణమని క్రికెట్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. తొలి ఓవర్ నుంచి 6 ఓవర్ల మధ్య యార్కర్లు సంధించలేదని అందుకే పంజాబ్ ఓటమిని చవి చూస్తిందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేనే నాలుగు ఓవర్లు బౌలింగ్ చేశానా?....

# నమ్మలేకపోతున్నా?: డిసి బౌలర్




**హైదరాబాద్:** ఐపిఎల్ లో భాగంగా పంజాబ్ పై ఢిల్లీ ఘన విజయం సాధించింది. పంజాబ్‌పై ఢిల్లీ మూడు వికెట్ల తేడాతో గెలిచింది. పంజాబ్ తొలుత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోఏయి 216 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్ విజయంలో ఓ కుర్రాడు కీలక పాత్ర పోషించాడు. మాధవ్ తీవారి నాలుగు ఓవర్ల బౌలింగ్ చేసి రెండు మెయిన్ వికెట్లు పడగొట్టాడు. చివరలో బ్యాటింగ్ కు దిగిన మాధవ్ ఎనిమిది బంతుల్లో 18 పరుగులు చేయడంతో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా అతడు మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించినందకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ జట్టులో ఆటగాడిగా అవకాశం ఇచ్చినందుకు జట్టు మేనేజ్‌మెంట్‌కు థ్యాంక్స్ చెప్పాడు. బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ సర్ తో బౌలింగ్ చేయడంలో చాలా కష్టపడ్డానని, ప్రతి ప్రాక్టీస్ సెషన్‌లో మెరుగుపరుచుకోవడమే తన లక్ష్యామన్నారు.తాను నాలుగు ఓవర్లు బౌలింగ్ చేయడం అద్భుతంగా ఉందని, ఈ వికెట్‌పై లెంగ్త్ బంతులు వేయడంతో పాటు వైడ్ బాల్స్, షార్ట్ బాల్స్ వేశానని వివరించాడు. రెండో ఓవర్‌లో ఎక్కువ పరుగులు ఇస్తే తానే బౌలింగ్ చేస్తానని అక్షర్ పటేల్ సరదాగా చెప్పాడని తెలియజేశాడు. బ్యాటింగ్ కోచ్ ఇయాన్ బెల్‌తో కలిసి పవర్ హిట్టంగ్స్‌పై ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తున్నానని వెల్లడించారు. తనలో పవర్ ఉందని బెల్ చెప్పాడని, అనవసరంగా ఫ్యాన్సీ షాట్లు ఆడొద్దని చెప్పాడని, బంతిని బట్టి కదలికలు ఉండాలని కోచ్ చెప్పారన్నారు. క్రికెట్‌లో మంచి చెడులు ఉంటాయని, ప్రాసెస్ కొనసాగించడం చాలా ముఖ్యమన్నారు. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో తన క్యాచ్ డ్రాప్ అయిందని, పరుగులు కూడా వచ్చాయని, తనకు అదృష్టం కలిసి వచ్చిందన్నారు. తాను బౌలర్‌నా? బ్యాట్స్‌మెన్‌నా అనే ప్రశ్నకు మాధవ్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చాడు. తాను వంద శాతం బౌలర్, వంద శాత బ్యాట్స్‌మెన్ అని చెప్పాడు.

# దృశ్యం 3 తెలుగు ట్రైలర్ విడుదల..
## ఈసారి వెంకటేష్ రీమేక్ లేదు!




మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' తెలుగు ట్రైలర్ విడుదలైంది. సోమవారం విడుదలైన ఈ ట్రైలర్‌తో తెలుగు ప్రేక్షకుల్లో ఉన్న ఓ ముఖ్యమైన సందేహానికి తెరపడింది. గత రెండు భాగాల్లా కాకుండా, ఈసారి వెంకటేష్‌తో రీమేక్ ఉండదని, మలయాళ వెర్షన్‌నే తెలుగులో డబ్ చేసి విడుదల చేయనున్నారని స్పష్టమైంది. మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా మే 21న ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.
ఈసారి కథలో కొత్త కోణాన్ని చూపించబోతున్నట్టు దర్శకుడు జీతూ జోసెఫ్ తెలిపారు. "గత రెండు భాగాల్లో జార్జ్ కుట్టికి తన వెనుక ఎవరున్నారో తెలుసు. కానీ ఈసారి తనను ఎవరు వెంబడిస్తున్నారో, శత్రువు ఎవరో తెలియని భయంలో అతను ఉంటాడు. ఇదే ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెడుతుంది" అని జీతూ జోసెఫ్ వివరించారు. ఈ తెలియని భయమే ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది.
ఇటీవల కొచ్చిలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మోహన్‌లాల్ సరదాగా మాట్లాడుతూ.. "జార్జ్‌కుట్టిని కాపాడమని నేను చాలాసార్లు అడిగాను, కానీ అతను ఇంకా సేఫ్ కాలేదు. కాబట్టి మీరు దృశ్యం 4 కూడా ఆశించవచ్చు" అని వ్యాఖ్యానించి, సీక్వెల్స్‌పై ఆసక్తిని పెంచారు. ఈ చిత్రంలో మీనా, అన్సిబా హసన్, ఎస్తేర్ అనిల్, సిద్దిఖ్, ఆశా శరత్ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.
ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోనీ పెరుంబవూర్ నిర్మించిన ఈ చిత్రం రన్ టైమ్ 2 గంటల 39 నిమిషాలుగా ఉంది. సినిమాకు సెన్సార్ బోర్డు యు/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. మే 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# శర్వానంద్ 'భోగి'.. మందారంగా డింపుల్ హయతి

యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి హీరోయిన్ డింపుల్ హయతి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'మందారం' అనే పాత్రలో నటిస్తోంది.
"ప్రపంచం కోరుకున్న అందం.. కానీ ఆ ఆత్మను ఎవరూ అర్థం చేసుకోలేకపోయారు" అనే క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎర్ర చీరలో డింపుల్ హయతి ఎంతో పవర్‌ఫుల్‌గా, బోల్డ్‌గా కనిపిస్తోంది. చేతిలో విసనకర్ర పట్టుకుని తీక్షణంగా చూస్తున్న ఆమె లుక్, 1960ల నాటి వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉంది. ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా, ఎవరినీ లెక్కచేయని తత్వంతో ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది.
ఇటీవలే ఈ సినిమా నుంచి మరో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆమె 'కందుల సులోచనా రాణి' అనే పాత్రలో మోదుగ ఆకులతో బుట్టలు అల్లే పల్లెటూరి యువతిగా కనిపించింది. ఈ చిత్రంలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నాడు.
1960ల కాలంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న రక్షాబంధన్ కానుకగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు.



# హీరోల బాటలో రకుల్ యూటర్న్.. మరో రమ్యకృష్ణ కానుందా?

ఒకప్పుడు హీరోలు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకొని.. ఆ తర్వాత యూటర్న్ లో భాగంగా విలన్ గా ప్రేక్షకులను మెప్పిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే గ్లామర్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ తన కెరీర్‌లో అత్యంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఎప్పుడూ చిలిపి పాత్రలు, గ్లామరస్ రోల్స్‌తో అలరించే ఈ భామ, ఇప్పుడు ఏకంగా రామాయణంలో 'శూర్పణఖ'గా నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలో కనిపించబోతోంది. నితేష్ తివారీ ప్రతిష్ఠాత్మక చిత్రంలో రకుల్ చేస్తున్న ఈ ప్రయోగం చూస్తుంటే, ఆమె మరో రమ్యకృష్ణలా పవర్‌ఫుల్ విలనిజం పండించబోతోందని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ విశేషాలు మీకోసం..
నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియన్ బిగ్గెస్ట్ మూవీ 'రామాయణ'లో రకుల్ ప్రీత్ సింగ్ ఎంట్రీ ఖరారైందనే వార్త ఫిల్మ్ నగర్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఈ సినిమాలో రావణాసురుడి సోదరి శూర్పణఖ పాత్రను రకుల్ పోషించబోతుందట. ఎప్పుడూ కమర్షియల్ సినిమాల్లో మెరిసే రకుల్, కథను మలుపు తిప్పే ఇలాంటి క్లిష్టమైన పాత్రను ఎంచుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.
గతంలో రమ్యకృష్ణ వంటి వారు నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలు చేసి తమ నట విశ్వరూపాన్ని చూపించారు. ఇప్పుడు రకుల్ కూడా అదే బాటలో నడుస్తోంది. హీరోయిన్ అంటే కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనకు ఆస్కారమున్న నెగటివ్ షేడ్స్ కూడా చేయగలనని ఆమె నిరూపించుకోవాలని చూస్తోంది. ఈ పాత్ర కనుక క్లిక్ అయితే, రకుల్ కెరీర్ గ్రాఫ్ పూర్తిగా మారిపోవడం ఖాయం. ఈ సినిమాలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. కన్నడ రాకింగ్ స్టార్ యష్ రావణాసురుడిగా కనిపించబోతుండగా, ఆయనకు సోదరిగా రకుల్ తన పెర్ఫార్మెన్స్‌తో పోటీ పడనుంది. ఇక యష్, రకుల్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందోనని అభిమానులు ఇప్పటి నుంచే ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. శూర్పణఖ పాత్ర రామాయణంలో చాలా కీలకమైనది. ఒకరకంగా కథలో ఘర్షణ మొదలయ్యేది ఆమెతోనే. ఈ పాత్రలో రకుల్ సక్సెస్ అయితే, భవిష్యత్తులో ఆమె కోసం మరిన్ని వైవిధ్యమైన, నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలు క్యూ కట్టడం గ్యారెంటీ. కేవలం అందంతోనే కాదు, తనలోని నటనతోనూ ఆడియన్స్‌ను భయపెట్టేందుకు రకుల్ సిద్ధమవుతోంది. స్టార్ హీరోయిన్ స్థాయి నుంచి గ్రే షేడ్ పాత్రకు యూటర్న్ తీసుకోవడం రకుల్ చేస్తున్న పెద్ద రిస్క్ అనే చెప్పాలి. కానీ, ఇలాంటి రిస్క్ తీసుకుంటేనే నటిగా గుర్తింపు వస్తుంది. మరి రామాయణంలో శూర్పణఖగా రకుల్ ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.

# మహాకాళేశ్వరుడి సన్నిధిలో తమన్నా..

ప్రముఖ నటి తమన్నా ఈ తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. బ్రహ్మ ముహూర్తంలో జరిగే అత్యంత పవిత్రమైన 'భస్మ హారతి' సేవలో ఆమె పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, తన స్నేహితురాలు, నిర్మాత ప్రజ్ఞా కపూర్‌తో కలిసి ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రోచ్చారణలు, గంటల నాదాల మధ్య జరిగిన ఈ క్రతువులో తమన్నా అత్యంత భక్తిశ్రద్ధలతో లీనమై ప్రార్థనలు చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.
దర్శనం అనంతరం తమన్నా మీడియాతో మాట్లాడుతూ, "దైవ పిలుపు ఉన్నప్పుడే ఎవరైనా ఈ క్షేత్రాన్ని దర్శించుకోగలరు. ఈ రోజు భస్మ హారతిని వీక్షించే అవకాశం కలగడం నా అదృష్టం. అక్కడ కూర్చుని ఆ ఆధ్యాత్మిక ప్రకంపనలను అనుభూతి చెందడం ఒక గొప్ప శక్తిని ఇచ్చింది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. ఆలయ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, తన రాబోయే ప్రాజెక్టులు విజయవంతం కావాలని మొక్కుకున్నారు. సినిమాల విషయానికి వస్తే, తమన్నా త్వరలో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్యాన్' అనే ఫోక్‌లోర్ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఏక్తా కపూర్, టీవీఎఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 28న రక్షా బంధన్ కానుకగా విడుదల కానుంది. మధ్య భారతదేశంలోని దట్టమైన అడవుల నేపథ్యంలో, పురాతన ఇతిహాసాలు, దేవాలయాల చుట్టూ ఈ కథ సాగనుంది. దీపక్ మిశ్రా, అరుణభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.



# ఎన్టీఆర్-నీల్ క్రేజీ అప్డేట్.. ముందుగానే ఫస్ట్ గ్లింప్స్?

2027 జూన్ 11న సినిమా రిలీజ్ అని తాజా సమాచారం
యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్' ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రంపై దేశవ్యాప్తంగా అంచనాలు నెలకొన్నాయి. కాగా, తారక్ పుట్టినరోజు సందర్భంగా మే 20న ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేస్తారని అందరూ భావించారు. అయితే, అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచేలా మేకర్స్ ఒక రోజు ముందుగానే ఈ గ్లింప్స్‌ను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మే 19 అర్ధరాత్రి 12 గంటలకు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసి, తారక్ పుట్టినరోజు వేడుకలను ముందుగానే ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. దీంతో అభిమానుల సంబరాలు అర్ధరాత్రి నుంచే మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా చిత్రం '===' తర్వాత తారక్ చేస్తున్న సోలో ప్రాజెక్ట్ కావడంతో దీనిపై భారీ హైప్ నెలకొని ఉంది. ఈ చిత్రాన్ని 2027 జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్, ఎలివేషన్స్‌తో తారక్‌ను ఎలా చూపిస్తారోనని సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

